


# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 09-12-2025 సంపుటి : 07 సంచిక 212 పేజీలు : 8 వెల : రూ 3-00


## వందేమాతరంపై చర్చలో మోదీ



న్యూఢిల్లీ: వందేమాతరం గీతానికి కాంగ్రెస్ పార్టీ, జవహర్ లాల్ నెహ్రూ

# జిన్నా వ్యతిరేకిస్తే నెహ్రూ సమర్థించారు..

'అన్యాయం' చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జాతీయ గీతం విషయంలో కాంగ్రెస్ పార్టీ రాజీపడితే, మాజీ ప్రధాని నెహ్రూ వందేమాతర గీతంలోని కొన్ని భాగాలు ముస్లింలకు నచ్చకపోవచ్చని అన్నారని తెలిపారు. వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారంనాడు పార్లమెంటులో జరిగిన ప్రత్యేక చర్చను మోదీ ప్రారంభించారు. వందేమాతర గీతానికి ఉన్న ఘన చరిత్ర, వలసపాలనకు వ్యతిరేకంగా వందేమాతర గీతం ప్రజల్లో రగిలించిన దేశభక్తి స్ఫూర్తిని వివరించారు.కాంగ్రెస్ పార్టీ ముస్లింలీగ్‌కు దాసోహం అనడం, వందేమాతర గీతాన్ని ముక్కలు చేయాలని నిర్ణయించడం దేశ దురదృష్టమని ప్రధాని ఈ సందర్భంగా అన్నారు. జిన్నా నిరసనకు దిగడంతో సుభాష్ చంద్రబోస్‌కు నెహ్రూ లేఖ రాశారని, గీతంలోని కొన్ని భాగాలు ముస్లింలకు నచ్చకపోవచ్చని అందులో పేర్కొన్నారని, గీతాన్ని సమీక్షించాలని కోరారని వివరించారు.వందేమాతరం రాసిన వేళ భారతదేశం బానిసత్వంలో ఉందని, 100 ఏళ్లు పూర్తయిన వేళ భారత్ రాజ్యాంగం గొంతు నొక్కేశారని, 1975లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించారని మోదీ గుర్తుచేశారు. దేశభక్తులను జైళ్లలోకి నెట్టేశారని అన్నారు. భారతదేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని పేర్కొన్నారు. వందేమాతర గీతం గొప్పతనాన్ని పునరుద్ధించుకునే గొప్ప అవకాశం ఇప్పుడు వచ్చిందని చెప్పారు. ఈ అవకాశాన్ని వదులుకోరాదని సూచించారు.బ్రిటిష్ వారు 1905లో బెంగాల్‌ను విభజించినప్పుడు వందేమాతరం ఒక ఆయుధంలా బలంగా నిలబడి ఐక్యతా స్ఫూర్తిని రగిల్చిందని మోదీ చెప్పారు. విభజించి పాలించాలనే విధానాన్ని బ్రిటిషర్లు అవలంభించినప్పుడు బెంగాల్ మేథో శక్తి దేశానికి మార్గదర్శకం చేసిందని అన్నారు. దేశాన్ని ఏకతాటిపై నడిపించిన వందేమాతర గీతానికి పునర్వైభవం రావాలని, ఇవాల్టి చర్చలు భవిష్యత్ తరానికి స్ఫూర్తి కావాలని, 2047 వికసిత్ భారత్ నెరవేరాలంటే వందేమాతరం స్ఫూర్తి అవసరమని ప్రధాని ఉద్బోధించారు.

# కరెంట్ ఛార్జీలపై సీఎం చంద్రబాబు గుడ్‌న్యూస్



అమరావతి, డిసెంబర్ 8: విధ్వంసమైన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ అనేక విజయాలను చవిచూసిందని.. కానీ 2024 విజయం.. నమ్మకం, విశ్వాసం మీద వచ్చిందని తెలిపారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్నారు. పరీక్ష రాసినప్పుడు పిల్లలు ఎంత టెన్షన్‌గా ఉంటారో తాము అంతే టెన్షన్‌గా ఉంటామని చెప్పుకొచ్చారు. జీఎస్డీపీ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నామని తెలిపారు.ఈ రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టగలుగుతారా? అనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని.. అయితే సిట్యుయేషన్ చూసి పారిపోమని ప్రజలకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. నాడు సూపర్ సిక్స్ తీసుకువచ్చామని... అయితే అభివృద్ధికి నిధులు లేవన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ బాగా తగ్గి అభివృద్ధి లేకుండా పోయిందని వెల్లడించారు. తరువాత అన్ని వ్యవస్థలను గాడిన పెట్టామన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌ను బాగా పెంచామని.. సుపరిపాలనకు టెక్నాలజీని అభివృద్ధి చేశామని అన్నారు. ఆగిపోయిన స్కీంలు అన్నింటినీ తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు.సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో చేపట్టామన్నారు. 18 నెలలుగా ప్రతి గంట, ప్రతి క్షణం కష్టపడ్డామన్నారు. 93 స్కీంలను మరలా రివైవ్ చేసినట్లు తెలిపారు. రూ.9000 కోట్ల సోలార్ విండ్ రెన్యూవబుల్ ఎనర్జీ కింద నాటి ప్రభుత్వం డబ్బులు పెంచేసిందని విమర్శించారు. కరెంటు ఛార్జీలు పెంచకుండా వ్యవస్థను నిలబెట్టామన్నారు. కరెంటు ఛార్జీలు ఈ ఏడాది కూడా పెంచమని... వచ్చే ఏడాది పెంచుకుంటామని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో చాలా చోట్ల గ్రౌండ్ వాటర్ పెంచగలిగామన్నారు. ఏపీ బ్రాండ్ రాష్ట్రంలో పూర్తిగా దెబ్బతిన్నదని.. పరిశ్రమలను వెళ్లగొట్టారని మండిపడ్డారు. విద్యా వ్యవస్థలో ఆంగ్ల మీడియం అని చెప్పి డ్రాపవుట్లను పెంచారన్నారు. ఆలిండియా లెవల్‌లో టాప్ ఫైవ్ ఉన్న ఎడ్యుకేషన్ సిస్టంను టాప్ త్రీ లేదా వన్‌కు తీసుకువస్తామని స్పష్టం చేశారు.భూగర్భ జలాలను పెంచడం కూడా చేశామన్నారు. ఇటీవల జరిగిన ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పెట్టుబడుల గురించి అందరికీ తెలిసిందన్నారు. జీఎస్డీపీ, తలసరి ఆదాయం ఎలా పెరిగిందో చూస్తే రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతోందని అర్థమవుతోందన్నారు. ప్రజలకు ఈ విషయాలన్నీ తెలియాలనే ఉద్దేశంతో అన్నీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర విభజన తరువాత టీడీపీ అయిదేళ్లు అధికారంలో ఉందన్నారు. ఇక్కడ సరాసరి జీఎస్టీ 13.5 శాతం సాధించామని... కేంద్ర జీఎస్డీపీ కన్నా ఎక్కువ సాధించామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక 12.02 శాతం వృద్ధి సాధించామని.... ఆల్ ఇండియా లెవల్‌లో 9.8 శాతంగా ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.కాగా.. 2025-26 తొలి అర్థ సంవత్సరం (ఏప్రిల్ నుంచి సెప్టెంబర్)... అలాగే 2వ త్రైమాసికం (జూలై నుంచి సెప్టెంబర్) ఫలితాలను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. స్థిర ధరల వద్ద నమోదైన ఆర్థిక వృద్ధి, రాష్ట్ర స్థూల ఉత్పత్తి, గ్రాస్ వాల్యూ అడిషన్, వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలు నమోదు చేసిన వృద్ధి గణాంకాలను విడుదల చేశారు. విభజన వల్ల రాష్ట్రానికి వ్యవస్థీకృతమైన నష్టం జరిగిందని ఈ సందర్భంగా సీఎం అన్నారు. 2019-24 పాలన వల్ల వ్యవస్థలు డీఫంక్ట్ అయ్యాయని... రాష్ట్రం అప్పుల్లో కూరుకు పోయిందని తెలిపారు.గత పాలకుల విధ్వంస పాలన వల్ల గ్రోత్ రేట్ తగ్గి రూ.7లక్షల కోట్ల జీఎస్డీపీ కోల్పోయామని వెల్లడించారు. గ్రోత్ రేట్ లేకపోవటం వల్ల రూ. 76,195 కోట్ల ఆదాయం కోల్పోయామన్నారు. గత ప్రభుత్వంలో ఎక్కువ వడ్డీలకు అప్పులు తేవటం వల్ల ప్రజాధనానికి నష్టం కలుగుతోందని చెప్పారు. రుణాల రీ-షెడ్యూలింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బ్రాండ్ తగ్గినప్పుడు వడ్డీ రేటు పెరిగిపోతుందని... తద్వారా రెవెన్యూ జీఎస్డీపీలో రాష్ట్రం చాలా నష్టపోయిందని చెప్పుకొచ్చారు. 25 ఏళ్ల క్రితం చేసిన ఐటీ పాలసీ వల్ల తెలుగు వాళ్ల తలసరి అదాయం గరిష్టస్థాయిలో ఉందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు ఎలా పెంచాలన్నదే ఎప్పుడూ తన ఆలోచన అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఇసుక స్కాం కేసు..

# సుప్రీంలో కీలక పరిణామం



న్యూఢిల్లీ, డిసెంబర్ 8: మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో జరిగిన ఇసుక కుంభకోణం కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎన్జీటీ విధించిన రూ.18 కోట్ల జరిమానాపై జేపీ వెంచర్స్ సుప్రీంలో ఐఏ దాఖలు చేసింది. ఎన్జీటీ విధించిన జరిమానాను తాము చెల్లించాల్సిన అవసరం లేదంటూ సుప్రీంలో జేపీ వెంచర్స్ వాదనలు వినిపించింది. ఇసుక తవ్వకాలకు పర్యావరణ అనుమతులు తీసుకున్నది ప్రభుత్వమే కాబట్టి తాము జరిమానా ఎందుకు చెల్లించాలని వాదించింది.కాగా.. చిత్తూరు జిల్లాలోని ఆరణీయార్ నదీ పరీవాహక ప్రాంతాల్లో బి-2 కేటగిరీలో 18 రీచ్‌లలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపినందుకు జేపీ వెంచర్స్‌కు ఎన్జీటీ రూ.18కోట్లు జరిమానా విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎన్జీటీ తీర్పుపై సుప్రీంను జేపీ వెంచర్స్ ఆశ్రయించింది. ఎన్జీటీ విధించిన జరిమానాను సుప్రీంకోర్టులో డిపాజిట్ చేయాలని జేపీ వెంచర్స్‌కు ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అయితే సుప్రీం ఆదేశాలలో సవరణ కోరుతూ తాజాగా జేపీ వెంచర్స్ ఐఏను దాఖలు చేసింది.ఈసీలు ప్రభుత్వమే తీసుకుందని, తాము తవ్వకాలు మాత్రమే చేపట్టినందున జరిమానా ప్రభుత్వమే చెల్లించాలని జేపీ వెంచర్స్ సుప్రీంకు తెలియజేసింది. ఇప్పటి వరకూ ఈ వాదనను ఎక్కడా వినిపించకుండా కొత్తగా తెరపైకి జేపీ వెంచర్స్ తీసుకొచ్చింది.

# ముదిరాజ్ చరిత్రలో కొత్త అధ్యాయం - దుబాయ్‌లో మొట్టమొదటి అంతర్జాతీయ మహాసభ




విభారే న్యూస్. కర్నూల్. టౌన్. డిసెంబర్ 8 చారిత్రాత్మక గ్లోబల్ కాన్ఫరెన్స్‌ను ప్రకటించిన అంతర్జాతీయ ముదిరాజ్ ఫోరం (రాజ్యాంగం, గ్లోబల్ బైలాస్, సంస్థ రూపకల్పన ఆవిష్కరప్రపంచవ్యాప్త ముదిరాజ్ సమాజానికి ఆహ్వానంప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న ముదిరాజ్ సమాజాన్ని ఒక అంతర్జాతీయ వేదికపైకి తీసుకువస్తూ, అంతర్జాతీయ ముదిరాజ్ ఫోరం తన తొలి ప్రపంచ ముదిరాజ్ మహాసభను ప్రకటించింది. ఈ చారిత్రాత్మక కార్యక్రమం డిసెంబర్ 13, 2025న దుబాయ్‌లో ఎ.ఓ.ఈ అధికారిక టేకాఫ్ సమ్మిట్ పేరుతో నిర్వహించబడనుంది.ఈ మహాసభలో ఎ.ఓ.ఈ యొక్క రాజ్యాంగం, పాలనా వ్యవస్థ, గ్లోబల్ బైలాస్, అలాగే సంస్థ యొక్క అధికారిక గుర్తింపు, లోగో, భవిష్యత్ దిశా నిర్దేశం అధికారికంగా ఆవిష్కరించబడతాయి. ప్రపంచస్థాయి దృక్పథంతో ముదిరాజ్ సమాజం స్వీయ శక్తి, నాయకత్వ వికాసం, సమిష్టి అభివృద్ధి దిశగా ముందడుగు వేయడంలో ఎ.ఓ.ఈ ముఖ్య భూమిక పోషించనుంది.ప్రపంచ అనుసంధానం, బహుళ సాంస్కృతిక వాతావరణం, అంతర్జాతీయ గుర్తింపు కలిగిన నగరం దుబాయ్, ఈ తొలి అంతర్జాతీయ మహాసభకు ఆతిథ్యం ఇస్తోంది. అమెరికా, యూరప్, ఆఫ్రికా, మధ్యప్రాచ్యం, ఆసియా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో నివసిస్తున్న ముదిరాజ్ కుటుంబాలు, వృత్తిపరులు, వ్యాపారవేత్తలు, యువత, మేధావులు, ఉద్యోగులు ఈ విశిష్ట గ్లోబల్ సమావేశానికి హాజరుకావాలని ఎ.ఓ.ఈ కోరుతోంది.ఈ సమ్మిట్ కేవలం సమావేశం మాత్రమే కాదు; ప్రపంచ ముదిరాజ్ సమాజం కలిసి కొత్త దిశగా ప్రయాణం ప్రారంభించే చారిత్రాత్మక ఘట్టం. సమాజ అభివృద్ధి, ఐక్యత, స్వాభిమానాన్ని అంతర్జాతీయ వేదికపై నిలబెట్టే కొత్త అధ్యాయం ఇది.ఎ.ఓ.ఈ అధికారిక టేకాఫ్ సమ్మిట్‌కు రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. పాల్గొనదలచిన వారు క్రింది లింక్ ద్వారా తమ వివరాలతో పాటు చిన్న రాత సమర్పించి రిజిస్టర్ కావచ్చు. అంతర్జాతీయ స్థాయి హాజరు ఉండే అవకాశం ఉన్నందున ముందస్తుగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచిస్తున్నారు. రిజిస్ట్రేషన్ లింక్:




# సంపాదకీయం

మంగళవారం 09-12-2025

## సివిల్ ఏవియేషన్ రంగానికి సరికొత్త పాఠాలు

ఏ వ్యాపారమైన సరే సప్లై డిమాండ్ సూత్రం ఆధారంగానే నడుస్తుంది డిమాండ్ అధికంగా ఉన్నప్పుడు ఆ కంపెనీ ఆర్థికంగా మరింత ఎత్తుకు ఎదుగుతుంది తన సేవలను మరింత విస్తృతం చేసుకుంటుంది వాస్తవానికి కంపెనీ బ్యాలెన్స్ షీట్ మొత్తాన్ని సప్లై డిమాండ్ సూత్రమే నిర్ధారిస్తుంది ఇలాంటి తరుణంలో సేవలను మరింత విస్తరించి ఉద్యోగులను మరింతగా పెంచి గొప్ప సంస్థగా ఎదిగాల్సిన సందర్భంలో యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఎలా ఉంటుందో ఇండిగో సంక్షోభం కళ్ళ ముందు కనిపించేలా చేస్తోంది ముఖ్యంగా ఇండిగో యాజమాన్యం వ్యవహరించిన తీరు భారతీయ ప్రయాణికులకు నరకం చూపిస్తోంది డొమెస్టిక్ సర్వీసులు మాత్రమే కాకుండా నాన్ డొమెస్టిక్ సర్వీసులలో కూడా ఇండిగో యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరించడంతో అంతర్జాతీయ ప్రయాణికులు కూడా నరకం చూస్తున్నారు. ఇండిగో సంక్షోభం సివిల్ ఏవియేషన్ రంగానికి సరికొత్త పాఠాలు చెబుతోంది అంతేకాదు ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తే ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో తేట తెల్లం చేస్తోంది ఇండిగోలో తలెత్తిన సంక్షోభాన్ని సరిగ్గా 30 సంవత్సరాల క్రితమే ఊహించారు చదువుతుంటే ఆశ్చర్యంగా అనిపించినప్పటికీ ఇది ముమ్మాటికి నిజం. సరిగ్గా 30 సంవత్సరాల క్రితం ఓ కామెడీ వీడియో ప్రస్తుత ఇండిగో సంక్షోభాన్ని కళ్ళ ముందు ఉంచుతోంది. 1995లో ఫుల్ టెన్షన్ టీవీ షోలో ఎస్ ఓ ఎస్ ఎయిర్ లైన్స్ ఎపిసోడ్ ప్రసారమైంది. ఆ ఎపిసోడ్లో విమానాశ్రయంలో సిబ్బంది కొరత ఉండటంతో ఒక వ్యక్తి లగేజీ నుంచి మొదలు పెడితే ఫ్లైట్ నడపడం వరకు అన్ని పనులు చేస్తాడు.. అప్పట్లో ఆ కామెడీ షో చాలామందిని నవ్వించింది. ఆ ఎపిసోడ్ అప్పట్లో చర్చకు కూడా దారితీసింది. ఇప్పుడు ఇండిగో ఎయిర్లైన్స్ లో నెలకొన్న పరిస్థితికి నాటి ఎస్ ఓ ఎస్ ఎయిర్లైన్స్ ఎపిసోడ్ నిలువుటద్దం లాగా కనిపిస్తోందని నెటిజన్లు పేర్కొంటున్నారు. సిబ్బంది కొరతతో ఒకే ఒక్క వ్యక్తి లగేజీ తీసుకురావడం, టికెట్లు ఇవ్వడం, పైలట్ అవతారం ఎత్తడం వరకు అన్ని చేయడం అప్పట్లో కామెడీగా అనిపించింది. కానీ ఇప్పుడు ఇండిగో సంక్షోభాన్ని చూస్తే భవిష్యత్తు కాలాన్ని ముందే ఊహించినట్టు అర్థమవుతోంది.. ఏది ఏమైనప్పటికీ విమానయాన రంగంలో ఇటువంటి దారుణం చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోందని'' నెటిజన్లు పేర్కొంటున్నారు. ఇండిగో సంక్షోభం వల్ల చాలామంది ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ఇండిగో సంస్థ ఇంతవరకు పూర్తిస్థాయిలో నష్ట నివారణ చర్యలు చేపట్టలేదు.. దీనికి తోడు కేంద్రం తీసుకొచ్చిన కొత్త నిబంధనకు వ్యతిరేకంగా ఇండిగో సంస్థ ఇలా నిరసన తెలిపిందని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇండిగో సంస్థ అర్థాంతరంగా విమానాలను రద్దు చేయడంతో దేశవ్యాప్తంగా కొద్దిరోజులుగా ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.. స్వయంగా కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగినప్పటికీ పరిస్థితి సద్దుమణగడానికి ఇంకా సమయం పట్టే విధంగా కనిపిస్తోంది. దీనికి తోడు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవహారంపై అత్యంత సీరియస్ గా ఉంది. ఇండిగో సంస్థ అసలు కథ ఏమిటో చూడాలని విచారణకు ఆదేశించింది. ఇండిగో సంక్షోభం నేపథ్యంలో అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇండిగో సంక్షోభం చోటు చేసుకోవడానికి గుత్తాధిపత్యమే ప్రధాన కారణమని తెలుస్తోంది. ప్రస్తుతం మనదేశంలో ఏవియేషన్ రంగంలో ఇండిగో సంస్థకు 63% వాటా ఉంది. ఎయిర్ ఇండియా కు 20% వాటా ఉంది. ఇక మిగతా సంస్థలకు ఉన్న వాటా అంతంత మాత్రమే. 2014లో ఇండిగో సంస్థకు 31.8%, జెట్ ఎయిర్ వేస్ సంస్థకు 21.7%, ఎయిర్ ఇండియాకు 18.4%, స్పైస్ జెట్ కు 17.4%, గో ఎయిర్ సంస్థకు 9.2% ఉండేది. ఇటీవల కేంద్రం అహ్మదాబాద్ ఘటన తర్వాత సరికొత్త నిబంధనలను అందుబాటులోకి తీసుకురావడంతో ఇండిగో సంస్థకు ఊపిరి ఆడని పరిస్థితి ఏర్పడింది. సివిల్ ఏవియేషన్ రంగంలో గుత్తాధిపత్యం ఉండడంతో ఇండిగో సంస్థ ఉన్నట్టుండి విమానాలను రద్దు చేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనకు తగ్గట్టుగా సిబ్బందిని నియమించుకోవడంలో ఇండిగో సంస్థ నిర్లక్ష్యం ప్రదర్శించింది. దీంతో విమానాలు రద్దయ్యాయి. సర్వీసులను నిలిచిపోవడంతో ప్రయాణికులకు విమానాశ్రయాలలో నరకం కనిపించింది. వాస్తవానికి ఈ రంగంలో గట్టి పోటీ ఉంటే ఇలా జరిగి ఉండేది కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.: దేశంలో ఇప్పుడు కనిపిస్తోంది విమాన సంక్షోభం. దేశీయ విమానయానంలో 60 శాతం షేరింగ్ కలిగిన ఇండిగో విమానయాన సంస్థ గుత్తాధిపత్యం, దాని వ్యక్తిగత ఇబ్బందులు తో దేశం మొత్తం బాధపడుతోంది. అలాగని ఇండిగో సంస్థను తక్కువ చేసి మాట్లాడలేం. ధర, సమయపాలన, సేవల్లో ఆ సంస్థ ముందంజలో ఉంది. దాని స్థాయికి ఇతర పౌర విమానయాన సంస్థలు చేరలేకపోతున్నాయి. అయితే ఓ ప్రైవేటు సంస్థ వ్యక్తిగత కార్యకలాపాలతో ప్రభుత్వానికి అంత సంబంధం ఉండదు. రోజువారి కార్యకలాపాలను తొంగి చూసే పరిస్థితి కూడా ఉండదు. కానీ ఇప్పుడు ఇండిగో విమాన సంక్షోభాన్ని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పై నెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా సో కాల్డ్ మేధావులు బురద జల్లేందుకు సిద్ధపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం విమాన పైలెట్ల విషయంలో ఏడాదిన్నర కిందట నిబంధనలను పెట్టింది. పౌర విమానయాన ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. దేశంలోనే అతిపెద్ద పౌర విమానయాన సంస్థగా ఉన్న ఇండిగో ఈ ఏడాదిన్నర కాలంలో నిర్లక్ష్యం చేసింది.

## ప్రాణం ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తా : పాల్వాయి రమాదేవి శ్రవణ్

చండూరు, డిసెంబర్ 08 : నల్లగొండ జిల్లా చండూరు మండల పరిధిలోని ఇడికూడా గ్రామంలో బీఆర్ఎస్, బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పాల్వాయి రమాదేవి శ్రవణ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. సోమవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మాజీ మంత్రి, దివంగత నేత పాల్వాయి గోవర్ధన్ రెడ్డి ప్రజలకు చేసిన సేవలకు అనుగుణంగా ఆయన కోడలుగా తన ప్రాణం ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో పాటు గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ప్రభుత్వం ఇచ్చే నిధులు కాకుండా తన సొంత నిధులతో గ్రామంలోని సమస్యలన్నీ తీరుస్తానని హామీ ఇచ్చారు. ఓటు వేసే బ్యాలెట్ పత్రంలోని వరుస సంఖ్య 2లోని కత్తెర గుర్తుపై ఓటర్లు తమ అమూల్యమైన ఓటును వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి శాంతన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల లింగయ్య, మాజీ ఉప సర్పంచ్ నాంపల్లి రమ్య గణేశ్, బీజేపీ నాయకులు జెట్టి యాదయ్య, వీరమల్ల మల్లేశ్, రై మున్నేసా బేగం సత్తార్, అబ్బనబోయిన యాలాద్రి, నల్ల శ్రీనివాస్, కదారి నరసింహ, ఏరుకొండ శేఖర్, ఇరిగి సునీత కిరణ్, ఇరిగి రాజు, బోయపల్లి సత్యనారాయణ, ఎండి జాకీర్ పాల్గొన్నారు.



## ఢిల్లీ పేలుడు కేసు.. నిందితులకు ఎన్ఐఏ కస్టడీ పొడిగింపు



ఆవశ్రీప్త్రతి ఎశ్రీజీబబి ఇజీబవ : ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన ఆత్మాహుతి దాడి కేసులో నలుగురు నిందితులకు ఎన్ఐఏ కస్టడీని పొడిగించారు. ఆ నలుగురికి ఇప్పటికే విధించిన నాలుగురోజుల కస్టడీ ముగియడంతో దర్యాప్తు అధికారులు వారిని ఎన్ఐఏ స్పెషల్ కోర్టులో ప్రవేశపెట్టారు. ఎన్ఐఏ అధికారుల అభ్యర్థన మేరకు కోర్టు వారిని కస్టడీని పొడిగించింది. కస్టడీని పొడిగించబడిన నిందితుల్లో డాక్టర్ ముజామిల్ గనయా, డాక్టర్ ఆదిల్ రాథర్, డాక్టర్ షాహీనా సయీద్, మత ప్రచారకుడు మౌల్వీ ముఫ్తీ ఇర్ఫాన్ అహ్మద్ ఉన్నారు. పటియాలా హౌస్ కోర్టులోని ఎన్ఐఏ స్పెషల్ కోర్టులో నిందితులను తాము ప్రవేశపెట్టామని, కోర్టు వారి కస్టడీని మరో నాలుగు రోజులు పొడిగించిందని అధికారులు వెల్లడించారు. నిందితులకు కోర్టు గతంలో జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఆ కస్టడీ ముగియడంతో ఎన్ఐఏ కోర్టులో ప్రవేశపెట్టగా 10 రోజుల ఎన్ఐఏ కస్టడీకి ఇచ్చింది. ఇప్పుడు ఆ 10 రోజుల కస్టడీ ముగియడంతో మరో నాలుగు రోజులు పొడిగించింది. కాగా ఎర్రకోట సమీపంలో గత నెలలో ఓ ఉగ్రవాది కారులో పేలుడు పదార్థాలతో వచ్చి ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. ఆ దాడిలో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురికి గాయాలయ్యాయి.

## స్పోర్ట్స్ అథారిటీలో 1191 పోస్టులు ఖాళీ : కేంద్ర మంత్రి మాండవీయ

న్యూఢిల్లీ: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో సుమారు వెయ్యి పోస్టులు ఖాళీ ఉన్నట్లు కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్సూక్ మాండవీయ తెలిపారు. కేరళలోని అట్టింగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ఎంపీ ఆదూరి ప్రకాశ్ అడిగిన ప్రశ్నకు ఇవాళ పార్లమెంట్‌లో మంత్రి మాండవీయ సమాధానం ఇచ్చారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో తీవ్రమైన నిధులు, సిబ్బంది కొరతున్నట్లు ఇటీవల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇచ్చిన నివేదిక పట్ల ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుందని ఆయన ప్రశ్నించారు. కమిటీ చేసిన ప్రతిపాదనలను గమనించామని, శాయ్‌లో మొత్తం 1191 పోస్టులు ఖాళీ ఉన్నాయని, కొన్ని పోస్టులకు ఇప్పటికే రిక్రూట్మెంట్ జరుగుతోందన్నారు. పార్లమెంటరీ స్థాయి సంఘం గత ఆగస్టులో క్రీడలకు చెందిన రిపోర్టును తయారు చేసింది. శాయ్‌లో ప్రస్తుతం 45 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నట్లు కాంగ్రెస్ ఎంపీ దిగ్విజయ సింగ్ అన్నారు. కొరతను తీర్చేందుకే కాంట్రాక్టు నియమాకాలు జరుగుతున్నాని, ఇది సంపూర్ణ పరిష్కారం కాదన్నారు. క్రీడలకు చెందిన పార్లమెంటరీ కమిటీలో ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ హర్భజన్ సింగ్, బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర, బాన్సురీ స్వరాజ్ కూడా ఆ కమిటీలో ఉన్నారు. ఖాళీలను నింపేందుకు రిక్రూట్మెంట్ డ్రైవ్ చేపట్టాలని, రానున్న ఆరు నెలల్లో యాక్షన్ రిపోర్టును సమర్పించాలని క్రీడాశాఖను కోరారు. క్రీడల శాఖకు 3794 కోట్లు గత ఏడాది కేటాయించారని, దాంట్లో 830 కోట్లు శాయ్‌కి అప్పగించినట్లు తెలుస్తోంది.




## మణిపూర్‌లో మైథీ తెగ ఎమ్మెల్యే తెగువ..

### కుకీ తెగ గ్రామాల్లో పర్యటన

న్యూఢిల్లీ: మెజారిటీ మైథీ మైనారిటీ కుకీ తెగల మధ్య దాడులు, ప్రతి దాడులతో 2023 మే నెలలో మణిపూర్ అట్టుడికింది. ఎన్నో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. అప్పటి నుంచి మైథీ ప్రాబల్యం ఉన్న ప్రాంతాలకు కుకీలు, కుకీల ప్రాబల్య ఉన్న ప్రాంతాలకు మైథీలు వెళ్లే ప్రయత్నం చేయలేదు. ఈ క్రమంలో మైథీ తెగకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే యుమ్నాన్ కేమ్‌చంద్ సింగ్ () తెగువను ప్రదర్శించారు. దాదాపు రెండున్నరేళ్ల విరామం తర్వాత ఆయన నాగా మెజారిటీ జిల్లాలైన ఉఖ్రుల్, కమ్‌జోంగ్‌లలోని కుకీ గ్రామాలైన లిటన్, చస్సాద్‌లలో పర్యటించారు. ఆ రెండు గ్రామాల్లోని కుకీల సాదకబాదకాలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యల పరిష్కారానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వచ్చే క్రిస్మస్ పండుగ నాటికి రాష్ట్రంలో సంపూర్ణంగా శాంతి నెలకొనాలని అందరం ప్రార్థిద్దామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేమ్‌చంద్ సింగ్ పిలుపునిచ్చారు. కాగా తైక్వాండో క్రీడాకారుడు అయిన కేమ్‌చంద్ ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. అంతకుముందు ఆయన అస్సాం తైక్వాండో అసోషియేషన్‌ను స్థాపించారు.



## స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనని వాళ్లు వందేమాతరం గురించి మాట్లాడుతున్నారు : అఖిలేష్ యాదవ్



న్యూఢిల్లీ: నాడు భారత స్వాతంత్ర్య సంగ్రామం లో పాల్గొనని వాళ్లు ఇప్పుడు వందేమాతరం గురించి, ఆ గీతం విలువల గురించి మాట్లాడుతున్నారని ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ విమర్శించారు. లోక్‌సభలో వందేమాతరంపై చర్చలో పాల్గొన్న అఖిలేష్.. అధికార బీజేపీ నేతలను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. వందేమాతరం జాతీయ గేయమని, ఆ గేయాన్ని ఒకరి నమ్మకాలను ఇతరులపై రుద్దే సాధనంగా వినియోగించడం కరెక్టు కాదని అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఇవాళ లోక్‌సభలో చర్చ చేపట్టారు. వందేమాతర గీతం స్ఫూర్తిని ప్రతిఒక్కరూ అనుసరించాలని, స్వాతంత్ర్య పోరాటం సందర్భంగా ఈ గీతం ప్రజలను ఒక్కటి చేసిందని అన్నారు. ఇవాళ కొన్ని విచ్ఛిన్నకర శక్తులు దేశాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం వందేమాతరం గీతాన్ని వాడుకుంటున్నాయని బీజేపీపై విమర్శలు చేశారు. వాళ్లు (బీజేపీ నేతలు) నాడు బ్రిటిష్ పాలకులు పాటించిన 'విభజించు.. పాలించు' పాలసీనే అనుసరిస్తున్నారని ఆరోపించారు.

## పాత 50 పైసల నాణేలు ఇంకా చెల్లుతాయి.. వాట్సాప్‌లో ఆర్బీఐ కీలక మెసేజ్‌లు!




పది రూపాయల నాణేలు చెల్లవని చాలా రోజులుగా ఓ ప్రచారం జరుగుతోంది. ఇది నమ్మి కొంతమంది వ్యాపారులు, దుకాణదారులు నాణేలను స్వీకరించడం లేదు. రూ.10 నాణేలు చెల్లుతాయని గతంలోనే పలుమార్లు ఆర్బీఐ క్లారిటీ ఇచ్చినప్పటికీ అదే అపోహ కొనసాగుతోంది. దీంతో నాణేల చెల్లుబాటుపై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించి, అవగాహన కలగించేందుకు ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా నాణేల చెల్లుబాటుపై సోమవారం నాడు ప్రజలకు వాట్సాప్‌లో పర్సనల్ మెసేజ్‌లు పంపించింది. నాణేల చెల్లుబాటుపై అవగాహన కల్పించేలా ఒక వీడియోను కూడా షేర్ చేసింది. వాట్సాప్‌లో ఆర్బీఐ పంపిన సందేశం మేరకు.. నాణేలు వేర్వేరు డిజైన్లతో ఉన్నప్పటికీ అవన్నీ చలామణీలో ఉన్నాయని ఆర్బీఐ స్పష్టం చేసింది. 50 పైసలు మొదలుకొని రూ.1, 2, 5, 10, 20 నాణేలు అన్నీ చట్టబద్ధమైనవేనని.. అవన్నీ సుదీర్ఘకాలం చలామణీలో ఉంటాయని తెలిపింది. నాణేల గురించి తప్పుదారి పట్టించే సమాచారాన్ని, పుకార్లను నమ్మవద్దని సూచించింది. ఎలాంటి సందేహం లేకుండా నాణేలను స్వీకరించాలని కోరింది. వ్యాపారులు కూడా సంకోచం లేకుండా ప్రజల నుంచి నాణేలను స్వీకరించాలని విజ్ఞప్తి చేసింది.

## అవినీతి రహిత సమాజమే మనందరి లక్ష్యం : సీపీ సన్ ప్రీత్ సింగ్




హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 8: అవినీతి రహిత సమాజం ఏర్పాటు చేయడం మన అందరి లక్ష్యమని వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. అవినీతి వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని వరంగల్ పోలీస్ కమిషనర్ జండా ఊపి ప్రారంభించారు. హనుమకొండ జూనియర్ కళాశాల నుంచి అశోక సెంటర్ వరకు నిర్వహించిన ఈ అవగాహన ర్యాలీలో విద్యార్థులతో పాటు, స్వచ్ఛంద సంస్థలకు సభ్యులు, ఏసీబీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ సన్‌ప్రీత్‌సింగ్ మాట్లాడుతూ అవినీతిని నిర్మూలించడం ద్వారా దేశాభివృద్ధి జరుగుతుందని, భవిష్యత్తులో అవినీతి నిర్మూలనలో విద్యార్థి, యువత పాత్ర చాలా కీలకమన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే 1064 టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ డీఎస్పీ సాంబయ్య, ఇన్‌స్పెక్టర్ రాజు, ఇతర ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

## చికెన్ ముక్క గొంతులో ఇరుక్కుని ఆటో డ్రైవర్ మృతి

రాజన్న సిరిసిల్ల ,ఎల్లారెడ్డిపేట మండలం విషాదం చోటు చేసుకుంది. గొల్లపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పాటి సురేందర్ (42) ఆదివారం ఇంట్లో చికెన్‌తో అన్నం తింటుండగా.. చికెన్ ముక్క గొంతులో ఇరుక్కుపోయింది. ఊపిరాడక అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనతో అతని కుటుంబం విషాదంలో మునిగింది. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## భోగాపురం అలా... విజయవాడ ఇలా

విజయవాడ, డిసెంబర్ 8,భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం 2026 జూన్‌కు మొదటి దశ పూర్తి చేసి విమానాలు రన్‌వేలో ల్యాండ్ చేసేందుకు సిద్ధమవుతుంటే, కృష్ణా జిల్లా గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ నిర్మాణం మాత్రం పిల్లకెళ్ల సాగుతోంది. ఐదున్నరేళ్ల క్రితం రూ.470 కోట్ల బడ్జెట్‌తో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనం పనులు మొదలయ్యాయి. 30 నెలల్లో పూర్తి చేస్తామని ప్రకటించారు. కానీ 68 నెలలు దాటినా ముగిసే పరిస్థితిలో లేదు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్ ను ఒటీఫీ గ్రూప్ నిర్మిస్తోంది. రూ.4,590 కోట్లతో వేగంగా పనులు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే 90 శాతానికిపై పనులు పూర్తి అయ్యాయి. వచ్చే నెలలో విమానాల ట్రయల్ రన్స్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. 2,800 ఎకరాల్లో 1,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం, అంతర్జాతీయ సర్వీసులు, కార్గో హబ్‌గా మారేందుకు సిద్ధమవుతున్న ఈ ప్రాజెక్ట్, ఉత్తరాంధ్ర కు మైలురాయిగా మారనుంది. గన్నవరం విమానాశ్రయం టెర్మినల్ మాత్రం ఆలస్యంగా జరుగుతోంది. 2019లో మొదలైన టెర్మినల్ నిర్మాణం, లోపలి సిమెంట్ స్ట్రక్చర్ పూర్తయినా, వెలుపలి స్టీల్ ఫ్రేములు, గ్లాస్ ఫాసాడ్ పనులు మాత్రం సాగుతున్నాయి. తాజా అంచనాల ప్రకారం, మరో ఆరు నెలలు పట్టే అవకాశం ఉంది. అంటే 2025 జూన్ లక్ష్యం కూడా దాటిపోతుంది. ఈ జాప్యం వల్ల రన్‌వే విస్తరణ చేసినా నిరుపయోగంగా వడిపోయింది. ఢిల్లీ, ముంబైకి మాత్రమే బోయింగ్ సర్వీసులు పరిమితమయ్యాయి. అంతర్జాతీయ ఫ్లైట్లు, పెద్ద ఎయిర్‌లైన్స్ సర్వీసులు ఆలస్యమవుతున్నాయి. విజయవాడ?హైదరాబాద్ రూట్‌లో ట్రాఫిక్ పెరిగినా దానికి తగ్గట్లుగా చర్యలు తీసుకోలేకపోతున్నారు. కేంద్ర ఏవియేషన్ మంత్రి కి రామ్మోహన్‌నాయుడు స్వయంగా రెండుసార్లు విజయవాడకు వచ్చి పరిశీలించారు. పనులు ఆలస్యంగా చేస్తున్న కాంట్రాక్టర్ ను హెచ్చరించారు. ఏడాదిన్నరలో కొత్త గడువులు పెట్టారు, 2025 జూన్ డెడ్‌లైన్‌లు జారీ చేశారు. కానీ పనులు మాత్రం ఊపందుకోవడం లేదు. నిర్లక్ష్యం ఎందుకన్న విమర్శలు ప్రజల నుంచి వస్తున్నాయి.

# 37 మంది ఎమ్మెల్యేలు మారలేదు..

విజయవాడ, డిసెంబర్ 8,ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. వన్ టూ వన్ భేటీల తర్వాత ఎమ్మెల్యే పనితీరు మెరుగైందని చంద్రబాబు అన్నారు. 37 మంది శాసనసభ్యులు మినహా మిగతా అందరి పనితీరు మెరుగుపడిందని.. ఓ 37 మంది ఎమ్మెల్యేల పనితీరు ఇంకా మెరుగుపడాల్సి ఉందన్నారు. ప్రతి ఎమ్మెల్యే పనితీరుపైనా సర్వే నివేదికలు తెప్పించుకుంటున్నానన్న చంద్రబాబు.. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. శనివారం రోజున టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ నేతలతో చంద్రబాబు భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. బీజేపీ కోసం ఆర్ఎస్ఎస్ ఎలా నిస్వార్థంగా పనిచేస్తోందో.. అదే తరహాలో ఓ సిద్ధాంతం ప్రకారం పార్టీ క్యాడర్‌ను సంసిద్ధం చేసుకోవాలని నేతలకు సూచించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరుపైనా చంద్రబాబు చర్చించారు. వైఎస్ జగన్ అర్థం పర్థం లేకుండా మాట్లాడే మాటలు పట్టించుకోవద్దని సూచించారు. విజ్ఞత కోల్పోయి మాట్లాడుతున్న మాటలకు విలువ లేదన్న చంద్రబాబు.. ప్రజలే వారికి బుద్ధి చెబుతారని అన్నారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా సీఎం చంద్రబాబు తిరుమల పరకామణి కేసుపై కీలక వ్యాఖ్యలు చేశారు. పరకామణిలో రూ.70వేల చోరీ చేసి.. రూ.14కోట్ల ఆస్తి రాసిచ్చేందుకు సిద్ధమయ్యారంటే ఎంత సంపాదించి ఉండొచ్చని చంద్రబాబు ప్రశ్నించారు. పరకామణి కేసులో వైఎస్ జగన్ శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడారని చంద్రబాబు విమర్శించారు, వైఎస్ జగన్‌కు దేవుడు అన్నా, భక్తుల మనోభావాలు అన్నా పట్టింపులేదని.. దొంగతనాన్ని కూడా తప్పు కాదనే వాళ్లను ఏమనాలని చంద్రబాబు ప్రశ్నించారు. నేరస్తుల్ని వెనకేసుకొస్తూ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని మండిపడ్డారు. తిరుమల శ్రీవారి భక్తులు, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని చంద్రబాబు అన్నారు.మరోవైపు ఏపీలో లేడీ డాన్ల వ్యవహారం చర్చనీయాంశమవుతున్న వేళ చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. నెల్లూరులో అరుణ, అరవ కామాక్షి వ్యవహారం చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో లేడీ డాన్ల విషయంపై చంద్రబాబు మీడియాతో చిట్ చాట్ సందర్భంగా స్పందించారు. వైసీపీ హయాంలో నెల్లూరులో మాఫియా చాపకింద నీరులా విస్తరించిందని ఆరోపించారు. లేడీ డాన్లు తయారు కావటం ఆశ్చర్యమేసిందన్న చంద్రబాబు..నేరాలకు పాల్పడే వారి తోకలు కట్ చేస్తామని హెచ్చరించారు.అమరావతిలో సమస్యలు పరిష్కారమై ప్రశాంతంగా ఉంటే.. కొంతమంది తట్టుకోలేకపోతున్నారన్న చంద్రబాబు... రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇక టీడీపీ హయాంలో హైదరాబాద్ అభివృద్ధి చెందిందన్న వాస్తవాన్ని తెలంగాణలో అధికారంలో ఉన్న పార్టీలు కూడా గుర్తిస్తున్నాయన్న చంద్రబాబు.. పరోక్షంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు.ఏపీ సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేకంగా జోన్ వ్యవస్థను తీసుకొస్తామని చెబుతున్నారు. బాబు నో మూడు జోన్లు అన్న మాట రావడంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. గతంలో వైసీపీ తెచ్చిన మూడు రాజధానుల ఫార్ములాకు కౌంటర్‌గానే జోన్ స్లోగన్ అందుకున్నారన్న టాక్ వినిపిస్తోంది.మళ్లీ ఫ్యూచర్‌లో కూడా ఆర్థిక, న్యాయ, పరిపాలనా రాజధాని అని లేనిపోని రచ్చ లేకుండా..డెవలప్‌మెంట్ మోడల్‌తో జోన్ సిస్టమ్‌కు ప్రపోజల్ రెడీ చేస్తున్నారట. అభివృద్ధి కోసమే జోన్ వ్యవస్థ అని బాబు చెప్తున్నప్పటికీ..వైసీపీని పూర్తిగా కార్నర్ చేయడానికే అన్న చర్చ అయితే జరుగుతోంది. అయితే మూడు ప్రాంతాలను మూడు జోన్లుగా చేసి..స్పెషల్ బోర్డు..స్పెషల్ ఆఫీసర్లను కూడా పెట్టేందుకు అంతా సిద్ధమవుతోందట. అభివృద్ధి పనులు, పెట్టుబడులు, ప్రాజెక్టులపై ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తూ.. ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయం ఇంప్లిమెంట్ అయ్యేలా మాస్టర్ ప్లాన్ రెడీ చేస్తున్నారట. విశాఖ, అమరావతి, రాయలసీమను ఆర్థిక జోన్లుగా డివైడ్ చేసి..ప్రతీ జోన్‌కు మూడు కమిటీలు ఉండేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్నారు. విశాఖ జోన్‌లోకి ఉత్తరాంధ్రలోని 9 జిల్లాలు..అమరావతి జోన్‌లోకి 8 జిల్లాలు, రాయలసీమ జోన్‌లోకి 9 జిల్లాలు రాబోతున్నాయి. రాయలసీమ జోన్‌కు తిరుపతి కేంద్రంగా ఉండబోతోంది. మూడు ఎకనామిక్ జోన్లకు కలిపి సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఓ స్టీరింగ్ కమిటీ కూడా ఉండేలా వ్యూహరచన చేస్తున్నారట.అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకూడదనేదే తమ ఆలోచన అంటున్నారు చంద్రబాబు. రాష్ట్రంలో మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రకటించారు. రీజనల్ బోర్డులతో అభివృద్ధి అన్ స్టాపబుల్‌గా కొనసాగుతుందని అంచనా వేస్తున్నారు. ఏపీలో గతంలో ఉన్న 13 జోన్ల వ్యవస్థను మార్చి, మూడు ప్రధాన జోన్లుగా చేయాలనే ప్రతిపాదన చర్చలో ఉంది. 2024 ఎన్నికల్లో టీడీపీ మ్యానిఫెస్టోలో ఈ అంశాన్ని ప్రస్తావించారుఇప్పుడు అమల్లోకి తెచ్చే ప్లాన్ చేస్తున్నారు. ఉత్తరాంధ్ర జోన్‌లో పోర్టులు, టూరిజం, ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్‌పై ఫోకస్ చేయనున్నారట. కోస్తా జోన్‌లో రాజధాని అమరావతి అభివృద్ధి, అగ్రికల్చర్, ఎ హబ్‌లు వంటి అంశాలు కీలకంగా కానున్నాయి. రాయలసీమ జోన్‌లో మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్‌తో పాటు ప్రాజెక్టులు, ఇన్వెస్ట్‌మెంట్లను అట్రాక్ట్ చేసే వ్యూహం ఉందట. ప్రతి జోన్‌కు సెపరేట్ బడ్జెట్, మానిటరింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తామంటోంది సర్కార్.పబ్లిక్ అటెన్షన్ గ్రాబ్ చేసేలా రీజనల్ బోర్డులపై టైమ్ చూసి లీకులు ఇచ్చారని అంటున్నారు. వైసీపీ మూడు రాజధానుల ఫార్ములా ఎలాగూ సక్సెస్ కాలేదు. కానీ కూటమి ప్రభుత్వం అమరావతి కేంద్రంగానే అభివృద్ధి చేస్తోందన్న విమర్శ ఉంది. అందుకే చంద్రబాబు రీజనల్ బోర్డుల ఏర్పాటుకు ప్లాన్ చేశారని అంటున్నారు. వైసీపీ మూడు రాజధానుల ఎజెండాకు కౌంటర్‌గా..జోన్ నినాదం ఎత్తుకున్నారని చెప్పుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతిలో డెవలప్‌మెంట్‌ను స్పీడప్ చేశారు.రాజధాని పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలనే ఆలోచనలో ఉన్నారు. అయితే అమరావతి రాజధాని అభివృద్ధి చేస్తూనే ఏపీలో మూడు ప్రాంతాల ఈక్వల్‌గా డెవలప్ చేయాలన్న స్టాండ్‌తో బాబు ముందుకు రావడం హాట్ టాపిక్ అవుతోంది.ఏపీలో అమరావతిని మాత్రమే అభివృద్ధి చేసి మిగిలిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారని వైసీపీ విమర్శలు చేయకుండా..అపోజిషన్‌కు అసలు చాన్సే ఇవ్వొద్దన్న ఆలోచనతో బాబు ఉన్నారట. అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి..పెట్టుబడులు..ఒక్క మాటలో చెప్పాలంటే అభివృద్ధి వికేంద్రీకరణ అన్నట్లుగా రీజనల్ బోర్డులను తెస్తున్నారట. బాబు చెబుతున్న మూడు జోన్ల నినాదం ఏపీ రూపురేఖలను మారుస్తుందా లేదా అనేది వేచి చూడాలి.

## సాగర తీరంలో రియల్ బూమ్

విశాఖపట్టణం, డిసెంబర్ 8, సాగరతీరం విశాఖపట్నం అభివృద్ధి మీద ఏపీ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. దీంతో విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయి. దీంతో విశాఖలో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోంది. అయితే నిర్మాణ రంగానికి సిబ్బంది కొరత వేధిస్తోందని బిల్డర్లు చెప్తున్నారు. మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో పురోగతి ఉన్నప్పటికీ.. నైపుణ్యం కలిగిన సిబ్బంది సరైనంతగా లేకపోవటంతో అమల్లో జాప్యం జరుగుతోందని చెప్తున్నారు. దీంతో ఖర్చులు పెరుగుతున్నాయని వెల్లడిస్తు?న్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నం అభివృద్ధి మీద ప్రత్యేక దృష్టి సారించింది. సాగర తీరం విశాఖను ఏపీ ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే విశాఖపట్నానికి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు తరలి వస్తున్నాయి. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ఐటీ సంస్థలు కూడా విశాఖలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో విశాఖపట్నం సహా ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం క్రమంగా పుంజుకుంటోంది. దీనికి తగినట్లుగానే నిర్మాణ రంగం కూడా పుంజుకుంది. అయితే విశాఖలో నిర్మాణ రంగాన్ని ఓ సమస్య ఇబ్బంది పెడుతోందని నిర్మాణ రంగంలోని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.విశాఖపట్నంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో నిర్మాణ కార్యకలాపాలు పెరుగుతున్నాయి, అయితే నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత కారణంగా విశాఖపట్నం నగర వృద్ధి మందగిస్తోందని బిల్డర్లు అభిప్రాయపడుతున్నారు. స్మార్ట్-సిటీ అప్‌గ్రేడ్‌లు, విమానాశ్రయ విస్తరణ, గృహనిర్మాణ ప్రాజెక్టులలో పురోగతి ఉన్నప్పటికీ.. నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత కారణంగా వీటి అమలు ఆలస్యం అవుతోందని అంటున్నారు. ఫలితంగా ఖర్చులను పెంచుతోందని కాంట్రాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. అనుభవజ్ఞులైన మేసన్‌లు, ఎలక్ట్రీషియన్లు, ఫినిషింగ్ కార్మికులు దొరకడం లేదని చెప్తున్నారు. దీంతో ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యమవుతోందని.. ఫలితంగా ఖర్చులు పెరగడమే కాకుండా, చిన్న, మధ్య తరహా సంస్థలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని చెప్తున్నారు.మరోవైపు విశాఖపట్నం నగరంలో మరిన్ని పనులు చేపట్టడానికి బిల్డర్లు సిద్ధంగా ఉన్నప్పటికీ.. నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత వేధిస్తోందని క్రెడాయ్ అధికారులు చెప్తున్నారు. విశాఖపట్నం దాని మౌలిక సదుపాయాల లక్ష్యాలను చేరుకోవాలంటే బలమైన, నమ్మదగిన శ్రామిక శక్తి అవసరమని వెల్లడిస్తు?న్నారు. సిబ్బందిలో పనితనాన్ని మెరుగుపరచడానికి , బిల్డర్లలో విశ్వాసాన్ని పెంపొందించడానికి క్రెడాయ్ నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోందన్నారు.మరోవైపు నైపుణ్యం కలిగిన సిబ్బంది కొరత కారణంగా విశాఖపట్నంలో ఇప్పటికే మున్సిపల్ ప్రాజెక్టుల నిర్మాణాలు మందగించాయి. ముఖ్యంగా రోడ్డు పనులు, పబ్లిక్ హాస్టళ్ల వంటి మునిసిపల్ ప్రాజెక్టులను నెమ్మదించాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాగే ఆలస్యమయ్యే కొద్దీ ఇళ్లు కొనుగోలు చేసే వారిలో విశ్వాసం తగ్గుతుందని రియల్ ఎస్టేట్ డెవలపర్లు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో నైపుణ్యం కలిగిన సిబ్బంది కోసం.. స్కేల్-అప్ అప్రెంటిస్‌షిప్‌లు, కాంట్రాక్టర్-ఇన్‌స్టిట్యూట్ లింకేజీలు, ప్రోత్సాహకాలు వంటివి అమలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

## సలసలగా మారుతున్న శింగనమల

అనంతపురం, డిసెంబర్ 8, శింగనమల నియోజకవర్గంలో టీడీపీ, వైసీపీలు పోటా పోటీగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ఎన్నికలకు ఇంకా మూడేళు సమయం ఉండగానే శింగనమలలో ఎన్నికల హీట్ మొదలయిందని చెప్పాలి. ప్రస్తుత ఎమ్మెల్యే,మాజీ మంత్రి ఇద్దరూ చెరొక పార్టీ తరుపున కార్యక్రమాలను చేపట్టడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో కంటే శింగనమలలో ఇప్పటికే పొలిటికల్ హీట్ పెరిగిందంటున్నారు. అనంతపురం జిల్లాలోని శింగనమల నియోజకవర్గం రిజర్వడ్ నియోజకవర్గం. వచ్చే ఎన్నికల నాటికి ఇది రిజర్వ్ డ్ నియోజకవర్గంగా ఉంటుందని చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఈ నియోజకవర్గం ఎలాగైనా మారే అవకాశముంది.అయితే శింగనమలలో గత ఎన్నికల్లో టీడీపీ తరుపున పోటీ చేసిన బండారు శ్రావణి విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి వీరాంజనేయులుపై గెలుపొందారు. గతంలో ఈ నియోజకవర్గం కాంగ్రెస్ కు కంచుకోట. ఆ తర్వాత వైసీపీకి అడ్డాగా మారింది. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి గెలిచిన జొన్నలగడ్డ పద్మావతిని పక్కనపెట్టి జగన్ కొత్త ప్రయోగం చేశారు. ట్రక్కు డ్రైవర్ వీరాంజనేయులును పోటీకి దింపారు. రాష్ట్రమంతటా ప్రచారం చేసుకున్నారు. తాను ట్రక్కు డ్రైవర్ కు సీటు ఇచ్చనని, డబ్బులున్న వారికి ఇవ్వలేదని,సామాన్యులకు తమ పార్టీ పెద్దపీట వేస్తుందని పదే పదే చెప్పారు. కానీ శింగనమల ప్రజలు వైసీపీ అభ్యర్థిని ఆదరించలేదు. 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన బండారు శ్రావణికే పట్టం కట్టారు.

# ఆన్ లైన్ లో పందెం కోళ్లు...

ఏలూరు, డిసెంబర్ 8, సంక్రాంతి అనగానే తెలుగు వారికి గోదావరి జిల్లాల్లో జరిగే కోడి పందేలు గుర్తుకువస్తాయి. భీమవరం పరిసరాల్లో పందేలకు ఉండే డిమాండ్‌కు తగ్గట్టే పుంజుల విషయంలో శ్రద్ధ పెడతారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో నాటుకోళ్ల పెంపక సెంటర్లు 200లకు పైగా ఉన్నాయి.సంక్రాంతి సీజన్‌లో వీటి విక్రయాల ద్వారా రూ.15 కోట్ల పైనే వ్యాపారం జరుగుతుంది. గతంలో కోడిపుంజులు కొనాలంటే వాటిని పెంచేవారి వద్దకు వెళ్లి కొనేవారు. ఇప్పుడు ఆన్‌లైన్‌లోనూ వాటిని అమ్ముతున్నారు.పందెం కోళ్లకు శిక్షణను ఇవ్వడంతో పాటు మేత, మందులకు ఒక్కో పుంజుకు రూ.20,000-రూ.25,000 వరకు ఖర్చుచేస్తారు. ఒక్కో పుంజు రూ.50 వేల నుంచి రూ.లక్షల్లో ధర పలుకుతుంది.ఫేస్‌బుక్‌తో పాటు ఇన్‌స్టాగ్రామ్, యుట్యూబ్‌ను వాడుకుంటూ భీమవరం, తాడేపల్లిగూడెం, కోనసీమ వంటి ప్రాంతాల్లోని కొందరు వీటిని అమ్ముతున్నారు. ఆ కోళ్లను సంబంధించిన వివరాలు



అన్నీ చెబుతున్నారు. కోళ్లను ఇస్తున్న శిక్షణ, ఆహారం వంటి వివరాలపై రీల్స్ చేసి పెడుతున్నారు. అంతేకాదు, ఈ-కామర్స్ వెబ్‌సైట్లలోనూ పందెం కోళ్లు దర్శనమిస్తున్నాయి.సంక్రాంతి సంబరాలు మరి కొద్దిరోజుల్లో ప్రారంభం కానున్నాయి. వందల కోట్లలో జరిగే పందేలు కావడంతో పందెం కోళ్లు మామూలుగా ఉండవు. బాడీ బిల్డింగ్ లేదా కుస్తీ పోటీల్లో దిగేటప్పుడు ఎలా తర్ఫీదు పొందుతారో అచ్చం అలానే పందెం కోళ్లను సిద్ధం చేస్తారు. పందేలు వందల కోట్లలో ఉంటే పందెం కోళ్లు ఎంత ధర పలుకుతుంటాయో తెలుసా..గోదావరి జిల్లాల్లో పందెం కోళ్ల పెంపకం కూడా ఓ వ్యాపారం మరి.సంక్రాంతి వచ్చిందంటే పిండి వంటలు, అతిథి మర్యాదలే కాదు.. కోస్తా జిల్లాల్లో మరీ ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో కోడి పందేలు పెద్దఎత్తున ఉంటాయి. కోడి పందేల కోసం ప్రత్యేకంగా స్టేడియంలు నిర్మిస్తారు. ఎల్‌సిడీ స్క్రీన్లపై కోడి పందేలను చూపిస్తారు. ఫ్లడ్ లైట్ వెలుతురులో రాత్రులు కూడా యధావిధిగా కొనసాగుతాయి. పోలీసులు అనుమతిచ్చినా ఇవ్వకున్నా కోడి పందేలు ఆగవు.కోడి పందేలకు సిద్ధమయ్యే కోళ్ల ధర కనీసం 20 వేల నుంచి ప్రారంభమై 2 లక్షల వరకూ ఉంటుంది. ఇది కేవలం కోడి పుంజు ఖరీదు మాత్రమే. పందెం కోళ్లలో చాలా రకాలుంటాయి. కాకి, సేతు, పర్ల, కొక్కిరాయి, డేగ, నెమలి, కౌజు, పూర, నల్లబొర ఇంకా ఇతర రకాలున్నాయి. జాతిని బట్టి రంగును బట్టి ధర ఉంటుంది. సంక్రాంతి 6-8 నెలల ముందు నుంచే వీటికి ప్రత్యేక శిక్షణ ఉంటుంది. తిండికే చాలా ఖర్చు పెడుతుంటారు. బాదం పప్పు, పిస్తా, అంజీర్, తేనె, మటన్ కీమా, విటమిన్ ట్యాబ్లెట్స్ ఇలా మెనూ పెద్దదే ఉంటుంది. డ్రై ఫ్రూట్స్ మూడు పూటలా పెడతారు. స్నానం గోరు వెచ్చని నీటితో చేయిస్తారు. చిన్న చిన్న కొలనులు ఏర్పాటు చేసి ఈత కొట్టిస్తూ ట్రైనింగ్ ఇస్తారు. ఆయుర్వేద వనమూలికలతో తయారైన ఆయిల్‌తో కోళ్లకు మసాజ్ చేస్తారు. కోళ్లు యాక్టివ్‌గా ఉండేందుకు ఈ ప్రక్రియ తోడ్పడుతుందంటారు. కేవలం రెండు ఉభయ గోదావరి జిల్లాల్లోనే సంక్రాంతికి 300-500 బరులు సిద్ధమౌతాయి. రాజమండ్రి, కాకినాడ, రాజానగరం, కాట్రేనికోన, అమలాపురం, రాజోలు, రావులపాలెం, సఖినేటిపల్లి, అంబాజీపేట, కొత్తపేట, మలికిపురం, నర్సాపురం, భీమవరం, పాలకొల్లు, వీరవాసరం, తణుకు, ఏలూరు, భీమడోలు ఇలా అన్ని ప్రాంతాల్లో భారీగా కోడి పందేలు కోట్ల రూపాయల టర్నోవర్‌తో జరుగుతుంటాయి. బరిని బట్టి 1 లక్ష నుంచి 25 లక్షల వరకూ ఒక్కొక్క కోడి పందెం జరుగుతుంది.

## కోటి సంతకాలు పూర్తి అయ్యాయా..

విజయవాడ, డిసెంబర్ 8, జగన్మోహన్ రెడ్డి దేనిని సీరియస్ గా తీసుకోవడం లేదు. తాను బెంగళూరులో ఉంటాను మీరు పోరాటం చేయండి అన్నట్టు ఉంది ఆయన పరిస్థితి. కూటమి ప్రభుత్వంపై పిలుపునిచ్చిన ఒక్క ఆందోళన కార్యక్రమంలో సైతం జగన్మోహన్ రెడ్డి కనిపించలేదు. ఆయన ఎప్పుడూ ప్రెస్ మీట్లకు పరిమితం అవుతున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి 175 నియోజకవర్గాల నేతలతో టచ్ లోకి వస్తున్నారు. వారికి ఆదేశాలు ఇచ్చి ఏవేవో కార్యక్రమాలను చేయిస్తున్నారు. వాటినే గ్రాండ్ సక్సెస్ అని చెప్పి ప్రకటనలు ఇస్తున్నారు. అనుకూల మీడియాలో చెప్పిస్తున్నారు. అయితే తాజాగా కోటి సంతకాల కార్యక్రమం పూర్తయిందని.. ఆ కోటి సంతకాలను రాష్ట్ర గవర్నర్కు నివేదిస్తామని జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. అయితే ఈ కోటి సంతకాలపై రకరకాల ప్రచారం సాగుతోంది.ఐదు కోట్ల మంది జనాభా ఉన్నారు. కోటి సంతకాలు అంటే ప్రతి ఐదుగురిలో ఒకరు విధిగా సంతకం చేయాలి. ఇప్పుడు కోటి సంతకాలు పూర్తయ్యాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చెబుతోంది. అయితే ఈ సంతకాలు ఎలా చేశారు అన్నది ఇప్పుడు ప్రశ్న. పైగా దాదాపు 100 నియోజకవర్గాల్లో వైసీపీ కార్యకర్తల అంతంత మాత్రమే. చాలామంది నేతలు నియోజకవర్గాలను పట్టించుకోవడం లేదు. ఇప్పటికీ అందుబాటులో రావడం లేదు. అటువంటి చోట్ల ప్రజలు సంతకాలు చేశారా? ఏదో యాంకర్ శ్యామల లాంటి వారు హైదరాబాదులో శిబిరాలు నిర్వహించి సంతకాలను సేకరించారు. పోనీ ఆమెలా ఏపీలో ఏ నియోజకవర్గంలో అటువంటి ప్రయత్నం జరిగింది? ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది కూడా.జగన్మోహన్ రెడ్డి కోటి సంతకాలు అనేసరికి అనేక రకాల సందేహాలు వచ్చాయి. అయితే కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసిందని ఈ సంతకాలు అని చెప్పుకొచ్చారు. కానీ గతంలో ఆయన తుఫాన్లు సంభవించిన సమయంలో సైతం కోటి రూపాయల విరాళం ప్రకటించిన సందర్భాలు ఉన్నాయి. కానీ ఆ డబ్బులు ఇచ్చిన దాఖలాలు లేవు. ఖర్చుపెట్టిన దాఖలాలు కూడా లేవు. ఎవరైనా ముఖ్యమంత్రి సహాయనిధికి సాయం అందిస్తారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం తానే సొంతంగా ఖర్చు పెడతానని చెప్పి కొంచెం కొంచెం తిట్లు పంపించి చేతులు దులుపుకున్నారు. ఇప్పుడు అదే మాదిరిగా కోటి సంతకాల సేకరణ ఉంటుందని సెటైర్లు పడుతున్నాయి. ఏదైనా పార్టీ కార్యక్రమం చేసినప్పుడు సీరియస్గా చేయాలి తప్ప.. ఇలా చేస్తే మాత్రం వికటించే పరిస్థితిలే అధికం. ఆ అంశంపై ఉన్న సీరియస్ నెస్ తగ్గుతుంది.

# ఆదిమూలం రివర్స్ అటాక్..

తిరుపతి డిసెంబర్ 8, తిరుపతి జిల్లా సత్యవేడు పాలిటిక్స్ రోజుకో మలుపు తిరుగుతున్నాయి. రాసలీల వీడియోతో ఇరికిపోయిన సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలంను టీడీపీ అధిష్టానం పక్కన పెట్టి, శంకర్ రెడ్డి అనే కొత్త నేతను ఇంచార్జ్‌గా నియమించడంతో రగడ మొదలైంది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నా.. తనకు సరైన ప్రోటోకాల్ దక్కడం లేదంటూ ఆదిమూలం గొడవ చేస్తున్నారు. తిరిగి తనకు పార్టీలో స్థానం దక్కదని డిసైడ్ అయిన ఆదిమూలం..ఇక తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యారట. మరోవైపు పార్టీ ఇంచార్జ్ శంకర్ రెడ్డి కూడా తనదైన శైలిలో పావులు కదుపుతూ, నియోజకవర్గంపై పట్టు సాధించే ప్రయత్నం చేస్తున్నారట. టీడీపీ అంతర్గత కలహాలతో సత్యవేడు రాజకీయం రసవత్తరంగా మారింది.కోనేటి ఆదిమూలం. సీనియర్ మోస్ట్ పొలిటికల్ లీడర్. జడ్పీటీసీ నుంచి ఎమ్మెల్యే వరకు ఎదిగారు. మొన్నటి ఎన్నికల్లో లాస్ట్ మూమెంట్‌లో టీడీపీ టికెట్ దక్కించుకుని సత్యవేడు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత కొద్ది నెలలకే..రాసలీల వీడియో రూపంలో బ్యాడ్ లక్ ఆయన తలుపు తట్టింది. దీంతో సీఎం చంద్రబాబు ఆదిమూలంపై సస్పెన్షన్ వేటు వేశారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసినప్పటి నుంచి ఆదిమూలం తిరిగి టీడీపీకి దగ్గరయ్యేందుకు రకరకాల యత్నాలు చేశారు. అయితే పార్టీ పెద్దలు మాత్రం ఆదిమూలంను పట్టించుకోలేదు.లేటెస్ట్‌గా శంకర్ రెడ్డిని టీడీపీ అధిష్టానం సత్యవేడు నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్‌గా నియమించింది. గత కొన్నేళ్లుగా టీడీపీకి తెరవెనక సహాయ సహకారాలు అందిస్తున్న శంకర్ రెడ్డి ఇప్పుడు నేరుగా సీన్‌లోకి వచ్చారు. మరోవైపు తనకు పార్టీలోకి రీఎంట్రీ లేదని కన్ఫామ్ చేసుకున్న ఆదిమూలం..ఇక రివర్స్ అటాక్ స్టార్ట్ చేశారు. పార్టీ ఇంచార్జ్ శంకర్ రెడ్డిపై మాటల యుద్ధానికి దిగుతున్నారు. ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గమైన సత్యవేడులో శంకర్ రెడ్డికి ఏం పని అంటూ..విమర్శలు ఎక్కుపెడుతున్నారు ఎమ్మెల్యే. తాను దళితుడిని అయినందు వల్లే అధికారులు గౌరవం ఇవ్వడం లేదని, ప్రోటోకాల్ ఉల్లంఘన జరుగుతుందంటూ వాయిస్ రైజ్ చేస్తున్నారు. దీంతో నియోజకవర్గంలో టీడీపీ రెండు వర్గాలుగా విడిపోయింది. ఇటీవల జరిగిన పార్టీ సమావేశంలోనూ రెండు వర్గాలు గొడవ పడ్డాయి. ఈ వివాదం క్రమంగా ముదురుతోంది.నియోజకవర్గ ఇంచార్జ్‌గా వచ్చిన శంకర్ రెడ్డి కూడా తనదైన శైలిలో పావులు కదుపుతున్నారు. దూకుడుగా ముందుకు వెళ్తూ ఎమ్మెల్యే ఆదిమూలంకు అన్ని విధాలుగా చెక్ పెట్టి, ఆయనను ఒంటరి చేసే ప్రయత్నాలు మొదలుపెట్టారట. నియోజకవర్గమంతా కలియ తిరుగుతూ మండలాల వారీగా కొత్త టీమ్‌ను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆదిమూలంకు వ్యతిరేక వర్గాన్ని కూడగడుతున్నారు. అధిష్టానం ఫ్రీ హ్యాండ్ ఇవ్వడంతో సత్యవేడులో మళ్లీ పార్టీని గాడిన పెట్టే పనిలో ఉన్నారు.మరోవైపు నియోజకవర్గంలోని ఎస్సీ నాయకులంతా ఇటీవల తిరుపతిలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆదిమూలం వ్యవహారాన్ని ఎండగట్టడం సంచలనంగా మారింది.

# పోలీస్ ప్రజా సమస్యల వేదికకు 95 ఫిర్యాదులు

**సత్వర న్యాయం అందిస్తాం : జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 08-నంద్యాల జిల్లా బొమ్మలసత్రం సమీపంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్, ఫిర్యాదిదారుల నుంచి 95 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదుపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి చట్ట పరిధిలో సత్వర న్యాయం అందిస్తామని తెలిపారు. నిర్ణీత గడువులో ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు. వేదికలో భూవివాదాలు, ఆస్తి వివాదాలు, అద్దె సమస్యలు, మోసాలు, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన ఫిర్యాదులు ప్రధానంగా వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# ఐఎంఏ ముందస్తు క్రిస్మస్ వేడుకలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 08-నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో నంద్యాల క్రిస్టియన్ వైద్యుల నిర్వహణలో స్థానిక మధుమణి సమావేశ భవనంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ముఖ్యఅతిథిగా, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ప్రారంభంలో క్రిస్మస్ కరోల్స్ అలరించాయి. ప్రధాన వక్త డాక్టర్ ఆండ్రూస్ జేసుదాస్ క్రిస్మస్ సందేశం ఇచ్చారు. మానవాళి రక్షణ కోసం క్రీస్తు జన్మించారని తెలిపారు. ఎన్ఎండీ ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. డాక్టర్ రవి కృష్ణ ఐఎంఏ భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. డాక్టర్ రాజశేఖర్ రూపొందించిన 'మహీమోన్నతుని జననం' వీడియో గీతాన్ని ఆవిష్కరించారు. చివర్లో క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీతో పాటు ఐఎంఏ సభ్యులు, నంద్యాల క్రిస్టియన్ వైద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐగాట్‌తో ఉద్యోగుల నైపుణ్యాల అభివృద్ధి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబరు 08:ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాలు పెంపొందించేందుకు ఐగాట్ కర్మయోగి యాప్ కీలక పాత్ర పోషిస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ భవనంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ యాప్ ద్వారా సిసిఎ రూల్స్, ప్రవర్తనా నియమాలపై వీడియో కోర్సులు అందుబాటులో ఉంటాయని, కోర్సులు పూర్తి చేసిన ఉద్యోగులకు సర్టిఫికెట్లు జారీ అవుతాయని తెలిపారు. భవిష్యత్తులో యాప్ పురోగతిని సీఎఫ్ఎంఎస్ ఐడీలు, వార్షిక ఇంక్రిమెంట్లతో అనుసంధానం చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. అత్యధిక కోర్సులు పూర్తి చేసిన పంచాయతీ రాజ్ ఈఈ, ఎక్సైజ్ ఎస్పీ, డీఈఓలను అభినందించారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లలో పెండింగ్ ఉన్న మార్కెటింగ్, పోలీసు, విద్యుత్ శాఖల అంశాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో శాతమంత ఈ?ఆఫీస్ అమలు చేయాలని, రెవెన్యూ అధికారులు ముందుండి కాగితరహిత కార్యాలయాలుగా రూపుదిద్దుకోవాలని సూచించారు. ఏజెంట్ స్పేస్‌లో డాక్యుమెంట్లు అప్లోడ్ చేయడంలో వెనుకబడ్డ శాఖలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ వెంటనే పెండింగ్ క్లియర్ చేయాలని ఆదేశించారు. అపార్ ఐడీల పురోగతి తక్కువగా ఉన్న మండలాల్లో వేగం పెంచాలని, విద్యాశాఖ 95 శాతం ఇంటర్మీడియట్ శాఖ 90శాతం లక్ష్యాలు సాధించాలని కలెక్టర్ సూచించారు.

# ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు.



విభారే న్యూస్ డిసెంబర్ 8 ఎమ్మిగనూరు..సోమవారం రోజుఎమ్మిగనూర్ లోని సెయింట్ జాన్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ వారు వారం రోజులపాటు కడిమెట్ల గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని ఈ రోజైన 08-12-2025 న మహిళా సాధికారత (ఉమెన్ ఎంపవర్మెంట్) పై అవగాహన కార్యక్రమంతో ముగించారు అని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ వారు చివరి రోజు కడిమెట్ల గ్రామంలోని స్త్రీలను ఉద్దేశించి మహిళలు, బాలికలను కూలీలుగా పంపకుండా పాఠశాలకు పంపాలని అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. అలాగే వారం రోజులపాటు జరిగిన ఈ ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న 50 మంది ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లకు సర్టిఫికేట్లను ప్రిన్సిపాల్ డా. కె. సుధాకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి. రఘు, ఇతర అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సావిత్రి భాయ్ పూలే జయంతి ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించాలి - ఆప్టా..

విభారే న్యూస్ డిసెంబర్ 8 కర్నూలు జిల్లా ప్రతినిధి..బడుగు, బలహీన వర్గాల ముఖ్యంగా మహిళా విద్య కొరకు జీవితాంతం వరకు పోరాడిన మహిళ శ్రీమతి సావిత్రి భాయ్ పూలే. దేశం లో మొట్టమొదటి బాలిక పాఠశాల ను ప్రారంభించి 1848 విద్యా ఉద్యమం ప్రారంభించిన సంఘ సంస్కర్త. ఆమె జయంతి అయిన జనవరి 3 తేదీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా అధికారికంగా ప్రకటించింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కూడా సావిత్రి భాయ్ పూలే జయంతి ని అధికారికంగా జరపాలని, అదే విధంగా ఆ రోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించాలి అని ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాష్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం జి మెహది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మానవ వనరుల శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు కి లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

# పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కు వచ్చిన 119 ఫిర్యాదులను విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం.

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్..**



విభారే న్యూస్ డిసెంబర్ 8 కర్నూలు జిల్లా ప్రతినిధి..ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 119 ఫిర్యాదులు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన. జిల్లా ఎస్పీ. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 119 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ... 1)సర్వ శిక్ష అభియాన్ లో ప్రభుత్వ పథకం కింద ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇస్తామని చెప్పి రూ. 1 లక్ష తీసుకొని గూడూరు కు చెందిన సుధాకర్ ఫేక్ ఆర్డర్ కాపీ ఇచ్చి 2 నెలలు పని చేయించుకుని మోసం చేశాడని కర్నూలు, శ్రీరామ నగర్ కు చెందిన అన్నమ్మ ఫిర్యాదు చేశారు. 2)ఇద్దరు కుమారులు ఉన్నారు .నాకు అన్నం పెట్టకుండా ఇంటి నుంచి గెంటేశారు. వారికి కౌన్సిలింగ్ ఇచ్చి నాకు అన్నం పెట్టే విధంగా చూడాలని ,న్యాయం చేయాలని గూడూరు కు చెందిన అంజనమ్మ ఫిర్యాదు చేశారు. 3)కర్నూలు ఆర్మీ ఎన్సీసీ క్యాంటీన్ లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని కర్నూల్ కు చెందిన కాశీం వలి రూ. 5 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, బాలాజీ నగర్ కు చెందిన భారతి ఫిర్యాదు చేశారు. 4)కర్నూల్, వెంకాయ పల్లె దగ్గర ఉన్న 1 ఎకర 40 సెంట్ల మా భూమిని కబ్జా చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూల్, మిలటరీ కాలనీ కి చంద్రమ్మ ఫిర్యాదు చేశారు. 5) కర్నూలుకు చెందిన బొజుగు కిషోర్ రూ. 11 లక్షల 10 వేలు తీసుకొని హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని, ఫేక్ లెటర్ ఇప్పించి మోసం చేశాడని హైదరాబాద్ కు చెందిన దీవ ఫిర్యాదు చేశారు. 6.పవన్ రెసిడెన్సి ఓనర్స్ వాట్సప్ గ్రూప్ లో నన్ను అవమానిస్తూ కించపరిచే విధంగా మాట్లాడిన వ్యాఖ్యలకు సంబంధించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కర్నూల్ కు చెందిన జ్ఞానేశ్వర గుప్తా ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , సిఐలు శ్రీనివాస నాయక్, ఇబ్రహీం, శ్రీధర్ లు పాల్గొన్నారు.

# నేడు సూర్య దేవాలయంలో ఆశ్లేష బలి పూజ..

విభారే న్యూస్ డిసెంబర్ 8 కర్నూలు జిల్లా ప్రతినిధి..సూర్యనారాయణ స్వామి దేవాలయంలోనేటి ఉదయం 7.30జరగబోవు ఆశ్లేషా బలి పూజా వివరణ. పూజ ప్రధానం 11000/- సంకల్పం...1000ఆశ్లేషా బలి పూజ ద్వారా ఆశ్లేషా నక్షత్రం వారు మరియు దీర్ఘకాల చర్మ వ్యాధులు, అనారోగ్య సమస్య,పితృ దోషాలు. సంతానం అభివృధి, వివాహ ప్రాప్తి, మానసిక ప్రశాంతత,సుబ్రహ్మణ్య స్వామి అనుగ్రహం సర్పదోషం నివారణ , సర్ప శాపం ద్వారా బాధ పడుతున్నవాళ్ళు ఈ ఆశ్లేషా బలి పూజలో పాల్గొని అనంతునియొక్క అనుగ్రహం పొందిసర్వ శుభాలను పొంది అనంతునియొక్క అనుగ్రహానికి పాత్రులు కాగలరు. సంప్రదించవలసిన నెం-98668002207981012787 దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు. 8896123777ఆఫీసు ల్యాండ్ ఫోను నెంబరు. 08518-234388.

# ప్రజా సమస్యల పరిష్కారానికి వేగం పెంచాలి

**రీఓపెన్ అర్జీలు వారం రోజుల్లో క్లియర్--**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబరు 08-ప్రజా పరిష్కార వేదికలో స్వీకరించే అర్జీలను ప్రాధాన్యంతో, నాణ్యతతో నిర్ణీత గడువులో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఆదేశించారు. సోమవారం నంద్యాల కలెక్టరేట్లో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకానికి ప్రతీకగా నమోదయ్యే ప్రతి అర్జీని బాధ్యతతో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో రీఓపెన్ అయిన 592 దరఖాస్తులను ఒక వారం రోజుల్లో పూర్తిస్థాయిలో పరిష్కరించాలని తెలిపారు. అలాగే ఎస్ఎల్ఎ పరిధిలో ఉన్న 1,797 అర్జీలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 292 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికై దరఖాస్తులు సమర్పించారు. స్వీకరించిన ప్రతి అర్జీని సంబంధిత శాఖలకు పంపించి సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# మున్సిపాలిటీలో వేదిక ఉంది ప్రజలు లేరు!-



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 08-నంద్యాల మున్సిపాల్టీ కార్యాలయంలోని ఆర్.ఓ భవనంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' ద్వారా అధికారులు క్రమం తప్పకుండా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నారు. అయితే పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చిన్నచిన్న సమస్యలకే మున్సిపాలిటీ కార్యాలయాన్ని దాటేసి నేరుగా కలెక్టర్ కార్యాలయాన్ని ఆశ్రయించడం గమనార్హం. మున్సిపాలిటీలో అన్ని సెక్షన్లకు సంబంధించి అధికారులూ, సిబ్బంది అందుబాటులో ఉన్నప్పటికీ ప్రజలు ముందుకు రాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. మున్సిపాల్టీలో మేనేజర్ శిల్పా, సీనియర్ అసిస్టెంట్లు విక్రమ్, నాగబ్రహ్మం, జిలానీ బాష తదితరులు విధులు నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి సిద్ధంగా ఉన్నారు. అయినా పట్టణ సమస్యలు మున్సిపాలిటీ పరిధిలోనే పరిష్కరించుకునే అవగాహన ప్రజల్లో లేకపోవడం ప్రధాన అడ్డంకిగా మారింది. మున్సిపాలిటీ కార్యాలయాన్ని సంప్రదిస్తే వెంటనే పరిష్కారం లభించే సమస్యలను కూడా పైస్థాయి కార్యాలయాలకు తీసుకెళ్లడంతో అనవసరమైన ఆలస్యం జరుగుతోందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా మున్సిపాలిటీ కార్యాలయంలోని ప్రజా వేదిక వద్ద తెలపాలని, స్థానికంగా పరిష్కారం పొందాలని సూచిస్తున్నారు.

# 10వ తేదీ బుధవారం షష్ఠి సందర్భంగా సుబ్రహ్మణ్యస్వామికి విశేష పూజలు..

విభారే న్యూస్ డిసెంబర్ 8 కర్నూలు జిల్లా ప్రతినిధి..శ్రీ సూర్య నారాయణ స్వామి దేవాలయంలో 10-12-25,బుధవారం, షష్ఠి. ఈ శుభ సందర్భంగా శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి వారికి అత్యంత విశేషంగా పూజలు, అర్చనలు,సర్ప సూక్త విధానంగా పంచామృత అభిషేకాలు జరుగును. ఈరోజ శ్రీ స్వామి వారికి అత్యంత విశేషమైనది. కావున వివాహ సమస్యలు, భూ సమస్యలు, సంతాన సమస్యలు ఉన్నవారు ఈరోజు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆరాధన ద్వారా తమ సమస్యలను దూరం చేసుకోని శ్రీ స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కాగలరు. పంచామృత అభిషేకం - 200/-మాసపూజ - 300/-నిత్య పూజ -3000/-సంప్రదించండి :-శ్రీధర్ శర్మ - 7995202082దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్..8896123777 ఆఫీసు ల్యాండ్ ఫోను నెంబరు.08518-234388



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**